క్లుప్తంగా

సోదర భావంతో మెలగాలి



ప్రసంగిస్తున్న ప్రసన్నలత

టెక్కలి: విద్యార్థినీ విద్యార్థులు సోదర భావంతో మెలగాలని టెక్కలి ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. టెక్కలి విశ్వజ్యోతి జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా గుడ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, న్యాయవాదులు డి.రాజేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డి.రవికుమార్, ఏఎస్సై నరసింగరావు ఉన్నారు.

24న కురాసిని అమ్మవారి జాతర

కంచిలి: కుంబరినౌగాం పంచాయతీ కొనక గిరిజన గ్రామంలో ఈ నెల 24వ తేదీన కురాసిని అమ్మవారి సంబర మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ నిత్యానంద జన్ని తెలిపారు. ఆ రోజు ఉదయం ఏడు నుంచి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వరకు జాతర జరుగుతోందన్నారు. శనివారం మధ్యాహ్నం, రాత్రి భక్తులకు అన్నసంతర్పణ ఉంటుందన్నారు.

క్రీడాసామగ్రి వితరణ

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన హాకీ జట్టుకు నందిగాం మండలం పెంటూరు గ్రామానికి చెందిన ప్రజ్ఞ హెల్పింగ్ హేండ్ సభ్యులు క్రీడా సామగ్రిని వితరణ చేశారు. కాశీబుగ్గ జెడ్పీ క్రీడా మైదానంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ మల్లేశ్వరరావు వీటిని క్రీడాకారులకు అందజేశారు. నేత్రాధికారి రోణంకి వెంకటరమణ, హాకీ కోచ్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వడ్డితాండ్ర పంచాయతీ కార్యదర్శి మృతి

సంతబొమ్మాళి: వడ్డితాండ్ర పంచాయతీ కార్యదర్శి గజిని తులసి (37) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆమె మృతికి ఎంపీడీవో జి.ఉమాసుందరి, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు దుంప శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు.

ట్యాబ్‌లు అందజేత

వజ్రపుకొత్తూరు రూరల్: డోకుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. సర్పంచ్ వడ్డి సరిత, సచివాయల మండల కోఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, ఎంపీటీసీ సభ్యురాలు కొయిరి భాగ్యలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, పాఠశాల చైర్మన్ రత్నాల పూర్ణచంద్ర ఉన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

టెక్కలి రూరల్: విద్యార్థులు లక్ష్యం పెట్టుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నందిగాం మండల ఎంపీపీ నడుపూరి శ్రీరాంమూర్తి అన్నారు. బుధవారం నందిగాం జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు సన్మార్గంలో నడవాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ జనార్దనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు ఉన్నారు.

ఉత్తమ సేవలే గుర్తింపునిస్తాయి

టెక్కలి రూరల్: ఉత్తమ సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని ఎంఈవో దల్లి తులసీరావు రెడ్డి అన్నారు. పూర్వపు మండల విద్యాశాఖాధికారి దాసరి నాగభూషణం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖాధికారిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా నాగభూషణం అందించిన సేవలు మరువ లేనివని కొనియాడారు. నాగభూషణాన్ని దుశ్శాలువతో సత్కరించి గౌరవించారు. ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తమ్మినేని వైకుఠరావు, బొడ్డేపల్లి నేతాజీ, రోణంకి శ్రీనివాసరావు ఉన్నారు.

25 తెలగకుల బహిరంగ సభ

ఇచ్ఛాపురం: ఈనెల 25వ తేదీన విజయనగరం జిల్లా పూసపాటిరేగ వద్ద నిర్వహించనున్న తెలగకుల బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలగకులస్తుల నాయకుడు పల్లంట్ల వెంకటరామారావు(పి.వి.ఆర్) కోరారు. తెలగ కులస్తులను బీసీల్లో చేర్చాలని కోరుతూ ఇచ్ఛాపురం నుంచి గత నెల 28వ తేదీన చేపట్టిన పాదయాత్ర పాయకరావుపేటలో ఈనెల 20వ తేదీన ముగిసింది. ఈ సందర్భంగా పి.వి.ఆర్ బుధవారం స్వేచ్ఛావతి అమ్మవారిని దర్శించుకొని పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పవర్‌బోర్ ప్రారంభం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వవార్డు సూడికొండలో ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌ను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు. ఇక్కడి ప్రజలు మంచినీటికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రస్తావించారు. దీంతో మున్సిపల్ నిధులు రూ.2.75 లక్షలు మంజూరు చేశారు. ట్యాంకర్‌తో పాటు పవర్‌బోర్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, సచివాలయాల కన్వీనర్ బడగల బల్లయ్య నాయుడు ఉన్నారు.

ప్రజల కోసమే వలంటరీ వ్యవస్థ



టెక్కలి: వలంటీర్లతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్ తదితరులు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా ప్రజల సంక్షేమాన్ని కోరుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ వలంటీర్ల వ్యవస్థను రూపకల్పన చేశారని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వలంటీర్ వ్యవస్థతో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి జరగడంతో జగన్‌కు మంచి నాయకుడిగా గుర్తింపు వచ్చిందన్నారు. అది తట్టుకోలేక టీడీపీ, జనసేన పార్టీల నాయకులు వలంటీర్లపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. టెక్కలి మండల పరిషత్ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఒక సంక్షేమ పథకం అందాలంటే జన్మభూమి కమిటీలు, రాజకీయ నాయకుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. అందుకే రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా ప్రతీ పేద, సామాన్య వర్గాలకు నేరుగా సంక్షేమ పథకాలు అందాలనే ఆలోచనతో సీఎం జగన్ వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారని చెప్పారు. ఈ ప్రాంతం అభివృద్ధికి పోర్టు నిర్మాణం చేస్తున్నారని, భవిష్యత్‌లో ఇదే వలంటీర్లలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఉపాధి కలిగే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గత ప్రభుత్వం పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సందర్భంగా వలంటీర్లతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ జి.సుజాత, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిశోర్, ప్రత్యేకాధికారి రఘునాథరావు, డీఎల్‌డీవో అలివేలు, ఎంపీడీవో విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, ఎంపీటీసీ సభ్యులు పి.హేమలత, కె.పార్వతి, వి.శ్రీధర్‌రెడ్డి, నాయకులు పి.చంటి, కె.అజయ్, ఎస్.సాబతో, బి.తులసీరావు, ఆర్.జయమోహన్, బి.రమేష్, బి.ధనుంజయ్, డి.రంగబాబు, పి.రాకేష్, బి.గోపాల్, ఆర్.కృష్ణారావు, డి.కుశుడు, డి.పోలయ్య, బి.భుజంగరావు, ఎస్.బాలకృష్ణ, బి.ఉదయ్, జె.తిరుమలరెడ్డి, బి.రామకృష్ణ, టి.ధర్మారావు, డి.కూర్మారావు, అనంతయ్య, రాజేష్, చంద్రరావు, డి.లోకేశ్వర్‌రెడ్డి, ఎస్.అప్పలస్వామి, బి.డిల్లేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయాలి



అగ్నికుల క్షత్రియ భవనానికి భూమిపూజ చేస్తున్న చైర్‌పర్సన్ విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

సోంపేట: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గెలుపునకు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. బారువ మేజర్ పంచాయతీలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

అగ్నికుల క్షత్రియ భవనానికి భూమి పూజ

జిల్లా పరిషత్ నిధులు రూ. ఐదు లక్షలతో బారువలో నిర్మించనున్న అగ్నికుల క్షత్రియ సంఘ భవనం పనులకు జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ శంకుస్థాపన చేశారు. సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, ప్రైల దేవదాస్ రెడ్డి, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, భువనేశ్వర్ పాణిగ్రాహి, కర్రి సత్యం ఉన్నారు.

క్షేత్రస్థాయిలో పనిచేయాలి

ఇచ్ఛాపురం రూరల్: రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. మశాఖపురంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ మాట్లాడుతూ.. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర యాదవ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం



మంత్రి అప్పలరాజుకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న దృశ్యం

మందస: మందస పట్టణంలోని వాసుదేవపెరుమాళ్ ఈ నెల 28వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు మంత్రి సీదిరి అప్పలరాజును బుధవారం నిర్వాహకులు ఆహ్వానం పలికారు. ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు శానాపతి కిశోర్‌కుమార్, కరతల తిరుపతిరావు, జామి ప్రసాదరావు, బి.రవికుమార్‌ను కలిసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే గిరిజనాభివృద్ధి

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని మందస జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, టంగర పుట్టి సర్పంచ్ సవర నవిత, పార్టీ జిల్లా కమిటీ వైస్ ప్రెసిడెంట్ సవర డొంబురు అన్నారు. వారు మాట్లాడుతూ.. ఇటీవల మందస మండలంలోని బొగాబందలో పర్యటించిన ఎంపీ రామ్మోహన్నాయుడు, శిరీషా గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

బెల్లుపడకాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పురపాలకసంఘం పరిధి బెల్లుపడకాలనీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్ కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

'ఆ ఇద్దరి ఓటమి ఖాయం'

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు ఓటమి ఖాయమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల విప్ బొడ్డు అప్పన్న మాట్లాడారు. టీడీపీకి చెందిన వారికే మరోసారి కండువాలు కప్పి అచ్చెన్నాయుడు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఓడిపోతామనే భయంతోనే అచ్చెన్న గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు. నాయకులు రోణంకి మల్లయ్య, పేడాడ వెంకటరావు, కోటబొమ్మాళి సర్పంచ్ బమ్మిడి గణపతి, ఉప సర్పంచ్ అనపాన బాలక్రిష్ణ, వార్డుసభ్యుడు మోహనరావు ఉన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

కాశీబుగ్గ: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 జిల్లాలో పలు బ్రాంచ్‌లకు నరసన్నపేట విద్యుత్ కార్యాలయం వేదికగా బుధవారం ఎన్నికలు జరిగాయి. పలాస బ్రాంచ్‌కు నూతన అధ్యక్షుడుగా కొమ్మల గిరీశ్వరరావు, కార్యదర్శిగా గార రాజారావు ఎన్నికయ్యారు

సొంతింటి కల సాకారం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



నూతన గృహ ప్రవేశ పూజల్లో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మశాఖపురం జగనన్న కాలనీలో నిర్వహించిన నూతన గృహ ప్రవేశాల్లో ఆమె బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో 17 మంది లబ్ధిదారులు జగనన్న కాలనీలో ఇళ్లు కట్టుకుంటుంటే ఓర్చుకోలేని ప్రతిపక్షాలు ఎన్నో అడ్డంకులు సృష్టించి నిర్మాణాలు నిలుపుదల చేశారన్నారు. అయినప్పటికీ న్యాయపరంగా పోరాటం సాగించి ఈ రోజు గృహ ప్రవేశాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, కౌన్సిలర్లు బచ్చు జగన్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు పాల్గొన్నారు.

మెరుగైన విద్యాబోధన జరగాలి

ఇచ్ఛాపురం రూరల్: సర్కారు బడుల్లో మెరుగైన విద్యాబోధన జరగాలని డిప్యూటీ ఈవో ఆర్.విజయకుమారి అన్నారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాశ్ ఇటీవల మండలంలో పర్యటించిన నేపథ్యంలో ఆయన సూచన మేరకు బుధవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో మండలం, మున్సిపాలిటీ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అకాడమిక్ క్యాలండర్ ప్రకారం సంబంధిత పాఠ్యాంశాలను పూర్తి చేయాలని, ఉపాధ్యాయులు డైరీని అనుసరించాలని అన్నారు. తరగతి గదిలో విద్యార్థుల చేతుల్లో ట్యాబ్‌లు ఉంచేలా, ఉపాధ్యాయులు వాటిని వినియోగించి పాఠాలు బోధించాలని అన్నారు. ఎంఈఓ కురమాన అప్పారావు, మామిడిపల్లి, పోలవరం, ధర్మపురం ప్రధానోపాధ్యాయులు అనంతరాం, విలియమ్స్, విశ్వనాథం ఉన్నారు.